## క్లుప్తంగా

### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): అనారోగ్యంతో వైద్యం చేయించుకునేందుకు ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఇద్దరికి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సీఎం సహాయనిధి మంగళవారం అందజేశారు. వింజమూరుకు చెందిన గూడూరు రామచంద్రారెడ్డికి రూ.3 లక్షలు, మహబూబ్‌జానికి రూ.25 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

### వైఎస్సార్ చేయూత సంబరాలు నేడు

ఆత్మకూరు: ఆత్మకూరు అర్బన్ వైఎస్సార్ చేయూత సంబరాలు బుధవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మంగళవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని ఎంజీఆర్ సమావేశ మందిరంలో నిర్వహించే వైఎస్సార్ చేయూత సంబరాలకు లబ్ధిదారులైన మహిళలు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి చెక్కు అందజేస్తారని తెలిపారు. అనంతరం ఇళ్ల పట్టాల పంపిణీ ఎమ్మెల్యే చేస్తారన్నారు.

### భూవివాదాలపై ఆర్డీఓ విచారణ



వివాదాస్పద భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ

సోమశిల: అనంతసాగరం గ్రామంలోని భూవివాదాలపై ఆర్డీఓ మధులత మంగళవారం విచారణ చేపట్టారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో వసతులు, సమస్యల పరిష్కారానికి సంబంధించి తహసీల్దారు నరసింహారావుతో చర్చించారు. కార్యక్రమంలో డీటీ గిరీష్, ఆర్‌ఐ రమేష్, వీఆర్‌ఓ బాబు ఉన్నారు.

### చౌకదుకాణంలో తనిఖీ



చౌకదుకాణం తనిఖీ చేస్తున్న అధికారులు

వరికుంటపాడు: మండలంలోని తూర్పుబోయమడుగుల చౌకదుకాణంలో మంగళవారం పౌరసరఫరాల శాఖ జిల్లా సహాయక అధికారి దేవినేని అంకయ్య తనిఖీ చేశారు. ఆయన రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. నిల్వల్లో వ్యత్యాసాలు ఉండడంతో 6–ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డీటీ చెంచయ్య, ఆర్‌ఐ సాయికిరణ్, వీఆర్వో కేశవమూర్తి తదితరులు ఉన్నారు.

### మేకపాటి పరామర్శ

ఉదయగిరి: పట్టణంలోని చాకలివీధికి చెందిన ట్రాన్స్‌కో విశ్రాంత లైన్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందిన నేపథ్యంలో విషయం తెలుసుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి, నాయకులు ఎంఏ రియాజ్, ఎంఏ సలీం, సైదాపురం ప్రసాద్ తదితరులున్నారు.

### మహిళకు స్వల్ప గాయాలు

మర్రిపాడు: రోడ్డు పక్కన చెట్లకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను కారు ఢీకొనడంతో ఓ మహిళ స్వల్పంగా గాయపడింది. ఈ ఘటన మండలంలోని డీసీపల్లి టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం జరిగింది. బద్వేల్ నుంచి బుచ్చి వైపు వెళ్తున్న కారు డ్రైవర్ నిద్ర మత్తులో ట్రాక్టర్ ట్యాంకర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. కారులో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులోని ప్రయాణిస్తున్న వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఓ మహిళ స్వల్పంగా గాయపడింది.

### వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

- ఏపీ కార్మిక సంక్షేమ మండలి డైరెక్టర్ కోటేశ్వరరావు

ఆత్మకూరు: నెల్లూరు ఎంపీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి, జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మాదిగలు విస్తృత ప్రచారం చేయనున్నట్లు మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏపీ కార్మిక శాఖ సంక్షేమ మండలి బోర్డు డైరెక్టర్ పెద్దిపోగు కోటేశ్వరరావు అన్నారు. ఆత్మకూరులోని దళితవాడల్లో పలువురు కార్యకర్తలతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. జాతీయ స్థాయి నేత విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం అదృష్టమన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న విక్రమ్‌రెడ్డి మరోసారి గెలిస్తే పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తారని, నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమ సంఘం ఇన్‌చార్జి మాదుగుల అశోక్, ఎం.సుబ్బారావు, ఎ రాజేష్, మున్నంగి సుబ్బారావు, వేమవరపు వెంకట్రావు పాల్గొన్నారు.

# జనం గుండెల నిండా.. వైఎస్సార్‌సీపీ జెండా

- సిద్ధం సభలకు సునామీలా జనం
- ప్రజాభిమానం ముందు పొత్తులు చిత్తు
- సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఆశీర్వాదంతో 175 స్థానాలు ఖాయం
- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన రోజు నుంచి జనం గుండెల్లో పెట్టుకున్నారని, ఏ ఎన్నికలు చూసినా అప్రతిహతంగా విజయదుందుభి మోగిస్తోందని, రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో జనమంతా జగన్ వెంటే నడిచేందుకు సిద్ధంగా ఉన్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. అంతకు ముందు వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జనమంతా జగన్ వెంటనే ఉన్నారని స్పష్టం చేశారు. సిద్ధం సభలకు సునామీలా పోటెత్తున్న జనమే అందుకు నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి సిద్ధం సభలకు జనాలు లక్షల్లో తరలివస్తున్నారని ఇదొక చారిత్రక ఘట్టమన్నారు. ఎన్నికల్లో ఉనికి నిలుపుకునేందుకు టీడీపీ అన్నీ పార్టీలతో పొత్తు పెట్టుకుంటుందని దుయ్యబట్టారు. ప్రజాభిమానం ముందు పొత్తులు పని చేయవన్నారు. రాష్ట్ర ప్రజలు టీడీపీ పాలనలోని చీకటి రోజులను, కరువును ఎప్పటికి మర్చిపోరని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాతే పేదల బతుకుల్లో మార్పులు వచ్చాయన్నారు.



అల్లూరు: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన లబ్ధిదారుల ఆశీర్వాదం పార్టీకి నిండుగా ఉందని, ప్రజాశ్వీరదంతోనే 175కి 175 స్థానాల్లో విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

**దగదర్తిలో విమానాశ్రయం నిర్మించి తీరుతాం**

దగదర్తి మండలం దామవరం వద్ద విమానాశ్రయాన్ని నిర్మించి తీరుతామని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, పారిశ్రామిక కారిడార్‌తో కావలి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇదే తరహాలో దామవరం వద్ద విమానాశ్రయ ఏర్పాటు కూడా పూర్తి చేసి తీరుతామన్నారు. అదే విధంగా కలుగోళమ్మ ఆలయం వద్ద ఫ్లై ఓవర్, కావలి బ్యాలెన్సింగ్ రిజ్వాయర్, సంగం బ్యారేజీ నుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌కు పైప్‌లైన్‌ల ఏర్పాటు కూడా వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని తెలిపారు. నాలుగున్నరేళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం



పాతాళపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కావలి నియోజకవర్గానికి రూ.2500 కోట్లు కేటాయించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

అల్లూరు: వైఎస్సార్‌సీపీ 13 వసంతాలను పూర్తి చేసుకుని 14వ వసంతంలో అడుగు పెట్టిన సందర్భంలో స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలను నిర్వహించారు. తొలుత వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్, నాయకులు దైవాదీనం ఉస్మాన్, రమేష్‌రెడ్డి, కరుణాకర్, వీరయ్య, సుధ, మనోహర్, మల్లి, రసూల్, జంషీర్ పాల్గొన్నారు.

**వరికుంటపాడులో..**



వరికుంటపాడు: కేక్‌కట్ చేస్తున్న తిరుపతి నాయుడు

వరికుంటపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్ వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మందలపు తిరుపతినాయుడు, రాయవరపు మధు, యరమల ప్రభాకర్‌రెడ్డి, సీహెచ్ మధు, పి.మల్లికార్జున, డి.చెన్నారాయుడు, ఎస్.నాగరాజు, టి.లక్ష్మీనారాయణ, కె.వెంకటేశ్వర్లు, వైసీ మాలకొండారెడ్డి, జి.రమేష్, టి.మోహన్, జి.భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పాతాళపల్లిలో..**

సోమశిల: మండలంలోని పాతాళపల్లిలో వైఎస్సార్‌సీపీ నేత బిజివేముల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న పొత్తు ప్రజలతోనే..



ఆత్మకూరు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ కేక్‌ను కట్ చేస్తున్న మహిళలు

- జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: సీఎం జగనన్న పొత్తు ప్రజలతోనేనని, పార్టీలతో కాదని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విక్రమ్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం ఒక సంచలనం అయితే.. ప్రతి ఎన్నికల్లో పార్టీ విజయం, పరిపాలన పెను సంచలనం, ఆదర్శనీయంగా ఉందన్నారు. అధికారం కోసం ప్రతిపక్ష పార్టీలన్ని పొత్తు పెట్టుకుని ఒకే ఒక్కడు జగనన్నతో యుద్ధం చేసేందుకు వస్తున్నాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలనే నమ్ముకుని ఒంటరిగా పోరాడుతున్నారని, ప్రజల సంపూర్ణ మద్దతు ఈ సమయంలో ఎంతో అవసరమన్నారు. సంక్షేమ పథకాల మేలును పొందిన ఉన్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రిని ఆశీర్వదించి పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, జెడ్పీటీసీలు పి ప్రసన్నలక్ష్మి, పార్థసారథి, పి రాజేశ్వరమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, స్థానిక నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, సురేష్ యాదవ్, నందవరం ప్రసాద్, జమ్ము, జమీర్, మర్రిపాడు, అనంతసాగరం, చేజర్ల, ఏఎస్‌పేట, సంగం మండలాల నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు

- ఉదయగిరి సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

సీతారామపురం (ఉదయగిరి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగినందున రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం రాత్రి సీతారామపురం మండలంలోని చిన్నాగంపల్లి, పబ్బులేటిపల్లి, గుండుపల్లి, మారంరెడ్డిపల్లి పంచాయతీల్లో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో గతంలో అమలు చేయలేనన్ని సంక్షేమ పథకాలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి పేదల ఆర్థిక పురోగతికి కృషి చేస్తున్నారన్నారు. సమాజంలో ధనిక, పేద వ్యత్యాసాలను తగ్గించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పడుతున్న తపన గమనించి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ ప్రభుత్వంలో మహిళల ఆత్మగౌరవం పెరిగిందని, ప్రతి పథకం మహిళల పేరు మీదనే అమలు చేస్తున్నారన్నారు. లంచం, అవినీతి లేని పాలన, ప్రతి గ్రామంలో నాడు–నేడు ద్వారా పాఠశాలలను ఆధునికీకరణ చేసి మెరుగైన వసతులు కల్పించి మంచి పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనకు ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడా గమనించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పేదల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డిని రెండో సారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి, నోట్లతో వచ్చే వారిని తరిమికొట్టాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసినా వైఎస్సార్‌సీపీని అధికారంలోకి రాకుండా ఏ శక్తి ఆపలేదన్నారు. అంతకుముందు పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, ఎంపీటీసీ దుగ్గిరెడ్డి లక్ష్మీకాంతమ్మ, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మునగాల రామచంద్రారెడ్డి, చప్పిడి తిరుపతిరెడ్డి, సీహెచ్ దుర్గాప్రసాద్, జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, సొసైటీ అధ్యక్షుడు జి.తిరుపాలు, స్థానిక నేతలు ఎం.శ్రీనివాసులు, పి.కాశయ్య, ఆర్.సుధాకర్‌నాయుడు, బేరి భాస్కర్‌రెడ్డి, కె.ప్రతాప్‌రెడ్డి, కలివెల ఎలీషాకుమార్ తదితరులున్నారు.

# టీడీపీ, బీజేపీ వర్గీయులు వైఎస్సార్‌సీపీలో చేరిక



బీకే అగ్రహారం నేతలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: మండలంలోని బీకే అగ్రహారం పంచాయతీకి చెందిన దాదాపు మంది టీడీపీ, బీజేపీ వర్గీయులు ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో దుత్తలూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం చేరారు. స్థానిక టీడీపీ నేత దేవరపల్లి రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు బండారు శ్రీనివాసులరెడ్డి, బండారు సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి నేతృత్వంలో పార్టీలో చేరిన వారికి రాజగోపాల్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. వీరందరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డికి తమ పంచాయతీ నుంచి దాదాపు 3 వేల మెజార్టీ తీసుకు వస్తామని, గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ హజరత్, మస్తాన్, నాయబ్, సుభాన్, పెద సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతుడు మాధవ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మేకపాటి

కలిగిరి: మండలంలోని కృష్ణారెడ్డిపాళెంకు చెందిన నిరుపేద యువకుడు కొండిబోయిన మాధవ ఇటీవల ప్రమాదవశాత్తు నదిలో మునిగి చనిపోవడంతో అతని కుటుంబానికి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఉపాధి నిమిత్తం మాధవ నిజామబాద్ వెళ్లాడు. ఈ నెల 9వ తేదీ ప్రమాదవశాత్తు నదిలో పడి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాజారెడ్డి మృతుడు మాధవ ఇంటికి చేరుకుని తండ్రి రమణయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. మాధవ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితిని చూసి చలించి రూ. 30 వేలు అందించారు. సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ మరో రూ. 10 వేలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు రావుల లక్ష్మీనారాయణరెడ్డి, నలతాటి యాదగిరి, చాగంటి మల్లారెడ్డి, మబ్బు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి పెట్టండి



మాట్లాడుతున్న ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి

అనుమసముద్రంపేట: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి సూచించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖల వారీగా అభివృద్ధిపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించేలా స్థానిక అధికారులు చొరవ చూపాలన్నారు. ఎన్‌ఆర్‌జీఎస్ ఆధ్వర్యంలో దాదాపు రూ.1.15 కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరయ్యాయని, ఆయా గ్రామాల్లో కావాల్సిన పనులను ఎంపీడీఓ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తుందని, ప్రతి శాఖకు చెందిన అధికారి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి గ్రామాల అభివృద్ధి కోసం పాటు పడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికలు రానున్న దృష్ట్యా గ్రామాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి శాఖాధికారికి ఉందన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా దాదాపు ఐదు ఎకరాల్లోపు రైతులకు నిమ్మ చెట్లను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ ప్రారంభం వాయిదా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం తాత్కాలికంగా వాయిదా పడింది. జిల్లాలోని మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేలా సుమారు రూ.288.89 కోట్లతో నిర్మించిన హార్బర్‌ను వర్చువల్‌గా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసేందుకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. వర్చువల్ ప్రారంభోత్సవాన్ని వీక్షించేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మత్స్యకారులను నేరుగా కలిసి, వారి కష్ట సుఖాలు తెలుసుకుని వారి సమక్షంలోనే ఫిషింగ్ హార్బర్‌ను స్వయంగా ప్రారంభించేందుకు ఆసక్తి చూపడంతో అధికారులు వర్చువల్ ప్రారంభోత్సవాన్ని రద్దు చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జువ్వలదిన్నెకు వచ్చే తేదీని ఒకటి, రెండు రోజుల్లో ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. ప్రారంభోత్సవం కోసం ముందుగానే ఎంపీడీఓ కార్యాల యం చేరుకున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి భారీగా తరలివచ్చిన మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమం కోసం సీఎం ఎంతో చేస్తున్నారని, మీ అందరితో ఆ సంతోషాన్ని పంచుకునేందుకు స్వయంగా వచ్చి ప్రారంభిస్తారని చెప్పడంతో హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.

# జగనన్న పాలన సంక్షేమాభివృద్ధికి చిరునామా

- నియోజకవర్గంలో రూ.1,800 కోట్లు ఖర్చు
- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

చేజర్ల: రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా జగనన్న నడిపిస్తున్నారని, సంక్షేమాభివృద్ధికి చిరునామాగా జగనన్న ప్రభుత్వం నిలుస్తోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మైపాటివారికండ్రిక, వావిలేరు గ్రామాల్లో విక్రమ్ రెడ్డి విజయీభవ యాత్ర నిర్వహించారు. స్థానికులు ఆయా గ్రామాల్లో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ ప్రజలు జగనన్నను గెలిపించుకుని సంక్షేమ పాలన కొనసాగించేలా ఆశీర్వదించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి, సామాజిక అభివృద్ధికి రూ.1.800 కోట్లు వెచ్చించినట్లు గుర్తు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధిని దశాబ్దాలుగా విస్మరించారన్నారు. తన సోదరుడు మేకపాటి గౌతమ్‌రెడ్డి, తన తండ్రి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించారన్నారు. తన హయాంలో పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని శరవేగంగా చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఏ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థి జగనన్న సంక్షేమాన్ని, అభివృద్ధిని దాటుకొని గెలవాలన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో విజయం సాధిస్తామనే ధీమాను జగనన్న వ్యక్తం చేస్తుంటే.. ప్రజలు సైతం ఇదే నినాదంతో ఉన్నారన్నారు. విజయీభవ యాత్ర ద్వారా ప్రతి గ్రామంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించామన్నారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక మేనిఫెస్టో సిద్ధం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మైపాటివారి కండ్రిక రూ.35 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, వావిలేరులో సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులునాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వావిలేరు సర్పంచ్ రాంబాబు, మైపాటివారి కండ్రిక సర్పంచ్ మాతంగి నర్సయ్య, వైఎస్సార్‌సీపీ నేతలు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధురెడ్డి, వెంకటరత్నం, పి.రామమనోహర్‌రెడ్డి, కర్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి క్రీడాకారుడికి ప్రోత్సాహక నగదు

ఆత్మకూరు: జాతీయ స్థాయిలో పెన్‌కాక్ సిలాట్ క్రీడలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన ఆత్మకూరుకు చెందిన క్రీడాకారుడు సాయికిరణ్‌ను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అభినందించి రూ.35 వేలు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు.

**సీఎం సహాయనిధి చెక్కుల అందజేత**

ఆరోగ్యశ్రీ వర్తించని క్రమంలో సీఎం సహాయనిధి నుంచి అందజేసిన నగదు చెక్కులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సంబంధిత బాధితులకు అందజేశారు. నియోజకవర్గం పరిధిలో 38 మందికి రూ.34.02 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు.

# ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

- విన్నర్లకు రూ.10 వేలు అందజేత



పోటీలను ప్రారంభిస్తున్న ఆదిశేషయ్య

ఆత్మకూరు: పట్టణంలోని 13వ వార్డు దళితవాడలకు చెందిన పలువురు యువకులు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని ఆదిఆంధ్ర పాఠశాలలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువకులు స్వతహాగా ముందుకొచ్చి ఈ పోటీలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించడం మంచి పరిణామమన్నారు. పోటీల్లో గెలిచిన విన్నర్ టీమ్‌కు రూ.10 వేలు, ద్వితీయ, తృతీయ విజేతలకు నగదును, షీల్డ్‌లను డాక్టర్ ఆదిశేషయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పి.పెంచలయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తోడేటి మణి, పోటీల నిర్వాహకులు విహారి, పేమల గణేష్, సీహెచ్ అనీల్, శాగలమూరి పవన్, కె విష్ణు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణానికి నిధులు



దేవాలయాల నిర్మాణానికి మంజూరైన చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: టీటీడీ అనుబంధ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పలు దేవాలయాల నిర్మాణానికి, పునఃనిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో 77 దేవాలయాలకు ప్రతిపాదనలు పంపంగా అందులో ఆరు దేవాలయాలకు సంబంధించి మొత్తం రూ.21 లక్షల మంజూరు కావడంతో ఆయా దేవాలయాల నిర్వహణ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరులోని తన కార్యాలయంలో మంగళవారం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతసాగరం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, అక్కలరెడ్డి అంకిరెడ్డి, అగ్రహారం సర్పంచ్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# డీసీపల్లిలో 272 పొగాకు బేళ్ల విక్రయం

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం 272 బేళ్లను విక్రయించినట్లు నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. మొత్తం 283 బేళ్లు వచ్చాయి. ఒకటి సీఆర్‌గా నమోదు కాగా మిగిలినవి తిరస్కరించారు. వేలంలో 36,601 కిలోల పొగాకును విక్రయించారు. కిలో గరిష్టంగా రూ.230 ధర లభించింది. వేలంలో 12 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.



## వింజమూరు గ్రామ పంచాయితీ కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం.26/A1/2024 **టెండరు ప్రకటన** తేది: 12-03-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వింజమూరు మండలం, వింజమూరు గ్రామ పంచాయితీకి చెందిన ఈ క్రింది షెడ్యూలులో కనపరచిన వివిధ రకముల **కాంట్రాక్ట్ సేవలను మరియు సామాగ్రి** ఒక సంవత్సర కాలమునకు అనగా **తే 01-04-2024ది నుండి తే31-03-2025ది వరకు** సరఫరా చేయుటకు వింజమూరు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు **తేది 23-03-2024 శనివారము ఉదయం గం॥ 11.00ల నుండి మధ్యాహ్నం గం.02.00ల వరకు** టెండర్లు స్వీకరించబడును. అదే రోజు **మధ్యాహ్నం గం.03.00 లకు** హాజరైన టెండర్లు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గల వారు ఈ క్రింద కనుపరిచిన ధరావత్తు రుసుము చెల్లించి టెండర్లు దాఖలా చేయవలెను. మిగతా వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.సెం. | వివరములు | ధరావత్తు రూ.లలో |
|---|---|---|
| 1 | వీధులు శుభ్రపరుచుటకు పురుషులు:15 మంది, స్త్రీలు :10 మందిని వెరశి మొత్తం: 25 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వహించుటకు 1 (ఒకరికి) ధరావత్తు | రూ.200/- |
| 2 | ట్రాక్టరు డ్రైవర్లు:3, ఎలక్ట్రీషియన్లు:2, డ్రైయిను క్లీనర్లు: 12 వెరశి మొత్తం : 17 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వహించుటకు 1 (ఒకరికి) ధరావత్తు | రూ.200/- |
| 3 | పి.డబ్ల్యు.యస్.ఆపరేటర్లు:4, యం.పి.డబ్ల్యు.యస్.ఆపరేటర్లు : 13 వెరశి మొత్తం:17 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వహించుటకు 1 (ఒకరికి) ధరావత్తు | రూ.200/- |
| 4 | బ్లీచింగ్, సున్నము, ఫినాయిలు మరియు పారిశుధ్య సామానులు వగైరా దఫాలు వారీగా సరఫరా చేయుటకు ధరావత్తు | రూ.1000/- |
| 5 | యల్.యఫ్ బుక్స్ & ఫారములు మరియు స్టేషనరీ సరఫరా దఫాలు వారీగా సరఫరా చేయుటకు ధరావత్తు | రూ.500/- |
| 6 | పి.డబ్ల్యు.యస్ సామాన్లు, విడిభాగములు సరఫరా చేయుట | రూ.1000/- |
| 7 | పి.డబ్ల్యు.యస్ కు చెందిన మోటార్లు రీవైండింగ్ పంపులు, స్టాటర్లు వగైరాలు దఫాలు వారీగా మరమ్మతులు చేయుటకు ధరావత్తు | రూ.1000/- |
| 8 | వీధి విద్యుత్ దీపముల విడిభాగములు సరఫరా చేయుటకు ధరావత్తు | రూ.1000/- |

**నోట్:** 1) టెండర్లు నిర్వహించు తేదిని ప్రభుత్వము వారు అనివార్య కారణముల వలన సెలవు దినముగా ప్రకటించిన ఎడల మరునటి కార్యాలయము పని దినమున టెండర్లు స్వీకరించబడును. 2) టెండర్లు పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దు పరుచుటకు లేదా వాయిదా వేయుటకు లేదా నిలుపుదల చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. 3) టెండరు దారులు గ్రామ పంచాయతీ విధించు నియమ నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి యుండు పద్ధతిపైన టెండర్లు దాఖలు పరచవలయును.

సం/- **బి.శ్రీనివాసులురెడ్డి,** పంచాయితీ కార్యదర్శి, వింజమూరు గ్రామ పంచాయితీ